క్లుప్తంగా

ఉద్యాన పంటల సాగుకు చేయూత

చీరాల టౌన్: ఇసుక నేలల్లో ఆకుకూరలు, పూలు, కూరగాయలు సాగు చేసే రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అందుబాటులోకి తెచ్చిందని ఉద్యానశాఖ అధికారి అలేఖ్య తెలిపారు. కావూరివారిపాలెంలో సాగు చేస్తున్న ఉద్యాన పంటలైన ఆకుకూరలు, కూరగాయలు, పూల సాగును బుధవారం ఉద్యానశాఖ అధికారులు సందర్శించి రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. కావూరివారిపాలెం గ్రామంలో సాగు చేస్తున్న ఉద్యాన పంటల రైతులతో తోటబడి విధానాలు, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణ సదుపాయాల గురించి వివరించారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, ఉద్యాన రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు, సాగు ఖర్చు తగ్గించుకునేందుకు పలు సూచనలు అందించారు. ఉద్యాన శాఖ, ఆర్‌బీకేల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి

చీరాల టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల్లో పనిచేసే సచివాలయ ఉద్యోగులు విధుల్లో అంకితభావంతో పనిచేయాలని ఎంపీడీఓ కె.నేతాజీ సూచించారు. బుధవారం గాంధీనగర్ గ్రామ సచివాలయాలను పరిశీలించారు. సచివాలయంలోని రికార్డులు, అర్జీల వివరాలను అడ్మిన్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతూ సచివాలయం ద్వారా అందించే సేవలను నిర్ణీత సమయంలోగా అర్జీదారులకు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు విధిగా అందించడంతో పాటు సచివాలయానికి వచ్చే ప్రజలకు జవాబుదారీగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అర్జీల విచారణ, పౌర సేవల్లో సిబ్బంది ముందుండాలన్నారు. సెక్రటరీలు, సచివాలయాల ఉద్యోగులున్నారు.

వృద్ధాశ్రమానికి బియ్యం అందజేత

పర్చూరు (చినగంజాం): నూతలపాడు గ్రామంలోని ఆశ్రయ వృద్ధుల ఆశ్రమానికి విద్యార్థులు క్వింటా బియ్యాన్ని అందించారు. నిరుపేదలకు గుప్పెడు బియ్యం (హ్యాండ్ ఫుల్ ఆఫ్ రైస్ ఫర్ ది పూర్) కార్యక్రమంలో భాగంగా ఇంకొల్లులోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు బుధవారం నూతలపాడులోని ఆశ్రయ వృద్ధాశ్రమాన్ని సందర్శించి బియ్యాన్ని అందించారు. నిరుపేదలకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధులతో మమేకమైన విద్యార్థులు వారి అనుభవాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ విద్యాసంస్థల డైరెక్టర్ విజయ భాస్కర్, ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాస రెడ్డి, జయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షంతో రైతన్న హర్షం



పంగులూరులో కురుస్తున్న వర్షం

జె.పంగులూరు: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం తేలిక పాటి వర్షం పడింది. మండలంలో ఖరీఫ్ సీజన్‌కు గాను 3750 ఎకరాలకు పైగా చీలుక మిర్చి, రబీలో 225 ఎకరాలు పై చీలుక మినుము, 150 ఎకరాలు మేర మొక్క జొన్న, 100 ఎకరాల మేర పత్తి సాగు చేశారు. ప్రస్తుతం శనగ పంట 2700 శనగ పంట వేయగా, ప్రస్తుతం కురుసిన వర్షానికి మరో 700 ఎకరాలు శనగ విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది. గత 20 రోజుల క్రితం పడిన వర్షం పంటలకు ప్రాణం పోయగా, ప్రస్తుతం పడిన వర్షంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ చెప్పినట్లు వచ్చే నెల 4,5 తేదీల్లో వర్షం పడే అవకాశం ఉందని తెలిపింది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన శ్రీనివాసరావు

పర్చూరు(చినగంజాం): బోడవాడకు సమీపంలో ఉన్న వెంగన్న కుంట వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పర్చూరుకు చెందిన తులసి శ్రీనివాసరావు తన ద్విచక్రవాహనంపై బోడవాడ వెళుతుండగా ఎదురుగా వచ్చిన కారు అతనిని బలంగా ఢీ కొట్టింది. 08 వాహనంలో పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం గుంటూరు తరలించినట్లు సమాచారం.

సొసైటీ అధ్యక్షునిగా 'వేముల'



వేముల చంద్రశేఖరరావు

చీరాల అర్బన్: పట్టణంలోని మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ డెవలప్‌మెంట్ సొసైటీ నూతన కార్యవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. క్లాత్ మార్కెట్‌లోని సొసైటీ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షునిగా వేముల చంద్రశేఖరరావు, ప్రథమ ఉపాధ్యక్షులుగా పోలిశెట్టి వేణుగోపాలరావు, ద్వితీయ ఉపాధ్యక్షులుగా గుర్రం రాఘవరావు, కార్యదర్శిగా తాతా కుమార స్వామి తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల అధికారిగా అమరా శ్రీనివాసరావు వ్యవహరించారు.

మాట తప్పని సీఎం జగన్



రావినూతలలో అభివాదం చేస్తున్న బాచిన కృష్ణచైతన్య



కూకట్లపల్లిలో డిస్‌ప్లే బోర్డులు ప్రారంభిస్తున్న పేరయ్య

బల్లికురవ: ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నేరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రెండోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా రైతు అధ్యక్షుడు, పార్టీ మండల అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. బుధవారం కూకట్లపల్లిలో వైఎస్సార్ సీపీ జెండా, డిస్‌ప్లే బోర్డులు ఆవిష్కరించారు. ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఇప్పల అంజిరెడ్డి, ఎంపీడీవో బ్రహ్మయ్య, ఈవోఆర్డీ సుమతి పాల్గొన్నారు.

నెరవేరిన హామీలు

మేదరమెట్ల: ఇచ్చిన హామీలతో పాటు చెప్పని సంక్షేమ పథకాలను అందచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడే అని రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని శాప్‌నెట్‌చైర్మన్, నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. రావినూతలలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాల లబ్ధి గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి, సర్పంచ్ విజయవీణ, మండల కన్వీనర్ రావి శ్రీధర్, నాయకులు పాల్గొన్నారు.

జగనే మళ్లీ సీఎం కావాలి

చినగంజాం: మండలంలోని మోటుపల్లి గ్రామ సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ -జగన్ కార్యక్రమాన్ని మండల పార్టీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సచివాలయం ఆవరణలో ఇప్పటి వరకు సచివాలయ పరిధిలో ప్రభుత్వ పథకాల లబ్ధికి సంబంధించి జరిగిన పనులు, నిధులు వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పథకాల గురించి వివరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండను ఆవిష్కరించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు, వలంటీర్‌లకు కిట్‌లను అందజేశారు. ఎంపీటీసీలు కొండూరి గోవింద్, ఆమంచి వెంకట సుబ్బారావు, ఎస్. సుబ్బారెడ్డి, పాదర్తి ప్రకాష్ , కేవీ సుబ్బారావు చౌదరి, పీ లక్ష్మీనారాయణ, శ్రీ రామకృష్ణ, బలరామయ్య పాల్గొన్నారు.

మార్టూరు: మండలంలోని ఇసుకదరిశి గ్రామంలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్ జగనే ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పార్టీ నాయకులు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఇంటింటికి తిరిగి మా నమ్మకం నీవే జగనన్న కరపత్రాలను పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రూ. 29.15 కోట్ల వివరాలున్న డిస్‌ప్లేను ఆవిష్కరించారు. సొసైటీ ప్రెసిడెంట్ మేరుగ కోటయ్య, సత్తెనపల్లి నరసింహం, మస్తాన్‌రావు, నాగేంద్రం, మండల పార్టీ కన్వీనర్ పఠాన్ కాలేషవలి, గడ్డంమస్తాన్ వలి, మైలా చిననాగేశ్వరరావు, ఎంపీటీసీ కరిముల్లా, స్థానికులు పాల్గొన్నారు.

చీరాల: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాపరాజుతోట సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, వైస్ చైర్మన్-2 శిఖాకొల్లి రామసుబ్బులు, గుంటూరు మాధవరావు, చీమకుర్తి బాలకృష్ణ, దాసరి రామకృష్ణ, కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకరరావు, మల్లెల లలిత, పొత్తూరి సుబ్బయ్య పాల్గొన్నారు. అలానే పట్టణంలోని శృంగారపేట సచివాలయం పరిధిలో జరిగింది. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, కోంద్రు బాబ్జి, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, కోలా శివ, ఎస్. అనిల్, కౌన్సిలర్ యాతం జ్యోతి, యాతం మేరిబాబు, మల్లెల లలిత, బత్తుల అనిల్, షేక్ కబీర్, షేక్ సుభాని, షేక్ రియాజ్, డొక్కా ప్రవీణ్ పాల్గొన్నారు. అలానే దేవాంగపురి-1 సచివాలయం పరిధిలో నిర్వహించారు. గవిని శ్రీనివాసరావు, ఆసాది అంకాల రెడ్డి, బుర్ల సాంబశివరావు, ఎస్.రాజ్‌కుమార్, వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, పి.ధనుంజయ, పి.శ్రీనివాసరావు, గుంటూరు వెంకటసుబ్బారావు, షేక్ మస్తాన్, బిట్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని గంగవరం సచివాలయంలో బుధవారం ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే



మోటుపల్లిలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



ఇసుకదరిశిలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పార్టీ నాయకులు



గంగవరంలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బండారు ప్రభాకర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. జేసీఎస్ కన్వీనర్ షేక్‌మస్తాన్ వలి, పంచాయతీ సర్పంచ్ బెల్లం సుధాకరరావు, గాదె వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ మేకల రాజగోపాల రెడ్డి, చామల నాగిరెడ్డి, ఎస్కే సుల్తాన్‌బీ, గుత్తికొండ అంజిరెడ్డి, కీసర వెంకటేశ్వరరెడ్డి, జాగర్లమూడి శ్రీను, ఆర్ రాఘవేంద్ర, ఆరే అంకిరెడ్డి, ఈఓఆర్డీ శ్రీనివాస

పట్టణ అభివృద్ధికి పెద్ద పీట

- 59 అంశాలను ఏకగ్రీవంగా మోదించిన కౌన్సిల్



అంజెండాలోని అంశాలను చదువుతున్న సీనియర్ అసిస్టెంట్ అర్జునరావు

అద్దంకి: పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ పెద్ద పీట వేస్తోందని మునిసిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ అన్నారు. స్థానిక మునిసిపల్ కౌన్సిల్ హాలులో బుధవారం చైర్మన్ అధ్యక్షతన మునిసిపల్ కమిషనర్ బి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. అజెండాలోని 59 అంశాలను సీనియర్ అసిస్టెంట్ అర్జునరావు చదవగా, చర్చించి అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. వాటిలో ముఖ్యంగా 1100 చెత్త బుట్టల కొనుగోలు, కమిషనర్‌కు కార్యాలయ విధులు, బయట విజిట్‌లు చేయడం కోసం అద్దె ప్రాతిపదికన వాహనం ఏర్పాటు ఉన్నాయి. అలాగే రూ.1లక్ష వ్యయంతో భవనాశి కాలువకు ఇరువైపులా ఉన్న చిల్ల చెట్ల తొలగింపు, గరటయ్య కాలనీలోని 18,19,20,21వ వీధుల్లో సీసీ రహదారులను చివరి వరకు వేసేందుకు అమోదం తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ హాలు చిన్నదిగా ఉన్నందున కార్యాలయం పైన ఏర్పాటు చేయు అంశాన్ని ఆమోదించారు. రూ. 5 లక్షల వ్యయంతో బొమ్మనంపాడు జగనన్న లే అవుట్‌లో వాటర్ సంపు ఏర్పాటు, రేణింగవరం రహదారి నుంచి బ్రహ్మానందం కాలనీకి వెళ్లే రోడ్డు వరకు ఉన్న ఎన్నెస్పీ కాలువకు ఇరువైపులా ఉన్న చిల్ల చెట్ల తొలగింపు చేపట్టాలని తీర్మానించారు. అలాగే రామనగర్ జంక్షన్ నుంచి నాగులపాడు రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణల తొలగింపుకు ఆమోదం తెలిపారు. మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఏర్పాటుకు, కార్యాలయానికి జనరేటర్ కొనుగోలు, 8వ వార్డులోని శ్మశానాన్ని అభివృద్ధి చేయడం, కాంప్లెక్సు వెహికల్ కొనుగోలు, కమిషనర్ చాంబర్ ఆధునికీకరణ, 14వ వార్డులోని కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ నిర్మాణం ఉన్నాయి. పోతురాజు గండి నుంచి కాకానిపాలెం కళ్యాణ మండపం వరకు రోడ్డుకు రెండు వైపులా ఉన్న ఆక్రమణల తొలగింపు, 7వ వార్డులో జీఎస్‌బీ రోడ్డు నిర్మాణం, 4వ వార్డు, 13వ వార్డుల్లో సీసీ రదారుల నిర్మాణం, 13వ వార్డులో గ్రావెల్ రహదారి, ప్రకాశం పంతులు విగ్రహాన్ని రహదారి మధ్య డివైడర్ ఏర్పాటు చేస్తారు. కార్యాలయంలో అటాచ్ బాత్‌రూమ్‌లు, బొమ్మనంపాడు జగనన్న కాలనీకి వెళ్లే రహదారికి ఇరవుపులా చిల్ల చెట్ల తొలగింపు వంటి అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా అమోదించింది. సమావేశంలో మేనేజర్ శ్రీదేవి, వైస్ చైర్మన్లు దేశు పద్మేశ్, కె. అనంతలక్ష్మి, కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే చేయూత



బాధితులకు సాయం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జంజనం, పార్టీ నాయకులు

చీరాల టౌన్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు ఇళ్లు కాలిపోయి నిరాశ్రయులైన మత్స్యకార కుటుంబాలకు చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అండగా నిలిచారు. ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున మూడు కుటుంబాలకు వారు పంపిన నగదును బుధవారం చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు వాడరేవులో బాధితులకు బుధవారం అందించారు. సొంతింటి నిర్మాణానికి, సబ్సిడీపై వేట పరికరాలు, వలలు అందించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎ.అంకాళరెడ్డి, మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ, పార్టీ నాయకులు అక్కల శ్రీనివాసరెడ్డి, ఎం .సువార్త, ప్రేమ్‌చంద్, గాలి, రాము పాల్గొన్నారు.

మన గ్రోమోర్ పరిశీలన



పంగులూరులో ఎరువులు పరిశీలిస్తున్న ఏఓ సుబ్బారెడ్డి

జె.పంగులూరు: పంగులూరులోని మన గ్రోమోర్ ఎరువుల షాపును గురువారం మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి పరిశీలించారు. షాపులో ఉన్న ఎరువులు, పురుగు మందులు వాటి బిల్లులు సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఏఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మన గ్రోమోర్ ఎరువుల షాపులోని ఎరువులు, పురుగు మందులు నాణ్యత ప్రమాణాలను పరిశీలించానని తెలిపారు. ఎరువులు సక్రమంగానే ఉన్నట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో, బయట షాపుల్లో ఎరువులు ధరలకు, మన గ్రోమోర్‌లో ఎరువులు ధరలకు వ్యత్యాసం ఉందని ప్రశ్నించగా 20.20.0.13 , 28.28.0.14, 35.14 ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో బయట ఎరువుల షాపుల్లో, ఓల్డ్ స్టాంక్ ఉండటం వలన వాటి ఎమ్మార్పీ రూ. 1200 మాత్రమే ఉందని తెలిపారు. ఈ సంవత్సరం జేజే-11 రకం శనగలు 875 క్వింటాళ్లు, కాక్-2 రకం శనగ విత్తనాలు 874 క్వింటాలు వచ్చాయని వాటిని 40 శాతం సబ్సిడీ రేటుకు రైతులకు అందజేస్తున్నామని తెలిపారు.

ఎరువులతో భూసారం పెంపు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కళాశాల అధ్యాపకులు

వేటపాలెం: భూసారం పెంపునకు జీవన, వర్మీకంపోస్టు ఎరువులు ఎంతగానో దోహదపడతాయని బాపట్ల వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ డీన్ డీడీ స్మిత్ పేర్కొన్నారు. అక్కాయిపాలెం పంచాయతీ లక్ష్మీపురంలోని నర్సరీలో ప్రొటెక్ట్ ఎన్‌జీఓ, భారతీయ వ్యవసాయా పరిశోధనా మండలి ఆధ్వర్యంలో వర్మీ కంపోస్టు తయారీపై శిక్షణ బుధవారం నిర్వహించారు. చీరాల వ్యవసాయ శాఖ ఏడీఏ ఎస్ఫ్రాయిం మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందస్తున్న వనరులను ఇ-క్రాప్ విధానాన్ని వివరించారు. వర్మీ కంపోస్టు ఆవస్యకత గురించి వివరించారు. భూసారాన్ని పెంచుకొనే మెళకువలు తెలియజేశారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించే విధానంపై అవగాహన కల్పించారు. అసోసియేట్ ప్రొఫెసర్ బి. హరిబాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. రాజ్‌కిరణ్, మాజీ సర్పంచ్ జంగిలి రాముడు, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

తూనికలు, కొలతల అధికారుల తనిఖీ



రేషన్ బస్తాలను పరిశీలిస్తున్న తూనికలు, కొలతల అధికారులు

వేటపాలెం: దేశాయిపేటలో గల పౌరసరఫరాల శాఖ గిడ్డంగిలో జిల్లా తూనికల కొలత అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లా తూనికల కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ పి. లిల్లీ ఆధ్వర్యంలో గోడౌనులో రేషన్ బియ్యం, కంది పప్పు, పంచదార బస్తాలను కాటాపై ఉంచి కొలిచారు. ముందుగా రేషన్ దుకాణాలకు తరలివెళ్లిన లారీని సరుకులను తిరిగా గిడ్డంగికి తీసు కొచ్చి కొలత నిర్వహించారు. అన్ని కొలతలు సక్రమంగా ఉన్నాయని సరిచూశారు. ఇన్‌స్పెక్టర్స్ బి. రామదాసు, కె. నాగేశ్వరరావు, డీటీ మాధవీలత ఉన్నారు.

నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం



యార్డు చైర్మన్, డైరక్టర్‌లతో ప్రయాణ స్వీకారం చేయిస్తున్న కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: అద్దంకి వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి పరిచేందుకుకు నూతన పాలక వర్గం కృషి చేయాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య, అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ అధ్యక్షురాలిగా జజ్జర ఈశ్వరమ్మ ఆనందరావు, వైఎస్ చైర్మన్‌గా మాకినేని శ్రీనివాసరావు, డైరక్టర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. కృష్ణచైతన్య మాట్లాడుతూ మార్కెట్‌యార్డ్‌ను గతం కంటే మరింతగా అభివృద్ధి పరచాలని నూతన పాలక వర్గానికి సూచించారు. మార్కెట్ యార్డులో వచ్చే వివిధరకాలైన నిధులను అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రిని మరలా సీఎంగా చేసుకోవాలని కోరారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్‌లచే ప్రమాణ స్వీకారం చేయించారు. మాజీ శాసన సభ్యుడు బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అద్దంకి వ్యవసాయ మార్కెటింగ్ యార్డు చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు కేటాయించటం మహిళా సాధికారతకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిందన్నారు. వెంకారెడ్డి, జ్యోతి హనుమంతరావు, గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, అద్దంకి మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్‌చైర్మన్ పద్మేష్, అనంత లక్ష్మి పాల్గొన్నారు.

ఏసు ప్రేమతత్వానికి చిహ్నం



యద్దనపూడిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న సంఘస్తులు

యద్దనపూడి: సమస్త మానవాళికి ప్రేమతత్వం నేర్పిన ఏసుక్రీస్తు మార్గం ఆనుసరణీయమని రెవరెండ్ పచ్చా రిచర్డ్స్ అన్నారు. మండల కేంద్రమైన యద్దనపూడిలోని ఏపిఫానియా క్రీస్తు లూథరన్ దేవాలయంలో అడ్వెంట్ క్రిస్మస్ ప్రాతఃకాల ఆరాధనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలు క్రిస్మస్ వరకు జరుగుతాయని రిచర్డ్స్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వేల సంవత్సరాల క్రితమే సమస్త మానవాళి కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నతుడు ఏసుక్రీస్తు అన్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి కొవ్వొత్తుల వెలుగుల్లో ఏసునామంతో ప్రార్థనలు నిర్వహించారు. సంఘ పెద్దలు నారాయణపాల్, బొల్లా సంగీతరావు, గొర్రె సంపత్, జీవన్, మేరిబాబు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి



మాట్లాడుతున్న తహసీల్దార్

బల్లికురవ: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు డిసెంబర్ 2,3 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ కె. రవిబాబు కోరారు. బుధవారం స్థానిక కార్యాయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించిన అనంతరం ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఎల్‌వోలు అందుబాటులో ఉండాలన్నారు. చేర్పులు, తొలగింపులు, సవరణలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు, వివరించారు. ఎంపీడీవో బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వశిష్ట హరేరామ ఆశ్రమంలో పూర్ణాహుతి



ప్రత్యేక అలంకరణలో స్వామివార్లు

కారంచేడు: స్థానిక వశిష్ట హరేరామ జపయజ్ఞ ఆశ్రమంలో బుధవారం అమ్మవారు, స్వామివార్లకు సంపూర్ణ పూర్ణాహుతి నిర్వహించారు. కార్తీకమాసం, ఆశ్రమ 4వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 22వ తేదీ నుంచి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్త బృందాలతో హరేరామ నామ సంకీర్తనలు నిర్వహించారు. చివరి రోజున స్వామివార్లకు హరేరామ జపయజ్ఞ ఆశ్రమ పీఠాధిపతులు ప్రణవానందగిరి స్వామి ప్రత్యేక పూజలు చేయించారు. విశ్వంబరానందగిరి స్వామి, కారంచేడు, పర్చూరు, ఇంకొల్లు, చీరాల, బాపట్ల ప్రాంతాలకు చెందిన భక్తులు హాజరయ్యారు.

ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలి



కొణిదెన సమావేశంలో ఎంఈఓ రమేష్‌బాబు

బల్లికురవ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థులను తీర్చిదిద్దాలని ఎంఈవో 2 కె. రమేష్ బాబు కోరారు. బుధవారం కొణిదెన, వైదన ఉన్నత పాఠశాలలో ఎస్‌జీజీ ఉపాధ్యాయులకు జరిగిన కాంప్లెక్స్ సమావేశాల్లో మాట్లాడారు. ఎస్‌సీఈఆర్‌టీ ప్రకారం ఐఎఫ్ఈ స్మార్టు టీవీ, ఎల్‌ఈడీ ప్రోజెక్టర్ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కాంప్లెక్స్ చైర్మన్ కేవీ వెంకటేశ్వరరావు, మారుతి, సెక్రటరీలు పీఆర్‌పీలు పాల్గొన్నారు.

మెరుగైన బోధనే లక్ష్యం



కుంకలమర్రులో మాట్లాడుతున్న ఎంఈఓ సత్యన్నారాయణ

కుంకలమర్రు (కారంచేడు): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన విద్య, బోధనలు అందించే లక్ష్యంతోనే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓలు ఎంపీ సత్యనారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని కుంకలమర్రు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలల సముదాయాల చైర్మన్, ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మావతి, కాంప్లెక్స్ కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులు తెలుసుకోండి



హక్కుల గురించి విద్యార్థులకు వివరిస్తున్న హెచ్ఎం రత్నకుమారి

చినగంజాం: వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం డి. రత్నకుమారి అన్నారు. పాఠశాలలో బుధవారం మేలుకొలుపు కన్స్యూమర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినియోగ దారుల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినియోగ దారుల దినోత్సవం 2023 సందర్భంగా వినియోగదారుల వ్యవహారాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మేలుకొలుపు కన్స్యూమర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి డి. ఇమ్మానియేలు మాట్లాడుతూ వినియోగదారులకు ఉండే హక్కులు గురించి, కల్తీ ఆహార పదార్థాలు గురించి తెలియజేశారు. వస్తువుల కొనుగోలు సమయంలో రశీదు పొందటం, తయారీ తేదీ, గడువు తేదీల గురించి తెలుసుకోవటం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కన్స్యూమర్ క్లబ్ బాధ్యులు ఆంజనేయులు, కట్టా శ్రీనివాసరావు, ఎస్. నరసింహారావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోలు బంకు పరిశీలన

పర్చూరు(చినగంజాం): పూసపాడు అడ్డరోడ్డు వద్ద ఏర్పాటు చేస్తున్న పెట్రోలు బంకును బుధవారం తూనికలు కొలతలు శాఖ జిల్లా అధికారులు పరిశీలించారు. జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రోలజీ పి. లిల్లీ, కారంచేడు మండల ప్రత్యేకాధికారి రామారావు, క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.